# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

**LMD COLONY KARIMNAGAR**

# CAREER DEVELOPMENT CENTRE

## INDUS TOWERS PLACEMENT DRIVE (02-03-15 & 03-03-15)

### ప్రాంగణ నియామకాలకు స్పందన

**ఎల్.ఎం.డి.,న్యూస్‌టుడే:** తిమ్మాపూర్ మండలం ఎల్ ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య యంత్ర కళాశాలలో సోమవారం కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఇండస్ టవర్స్ కంపెనీ ప్రతినిధులు వివిధ కళాశాలల విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ కళాశాలల నుంచి మెకానికల్, ఈఈఈ విద్యార్థులు ప్రాంగణ నియామకాలకు హాజరు కాగా వారికి తొలుత కంపెనీ ప్రతినిధులు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆన్‌లైన్ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థుల వివరాలను రాత్రి పొద్దుపోయాక ప్రకటించినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది ఆన్‌లైన్ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు మంగళవారం తదుపరి పరీక్షలు నిర్వహించి తమ కంపెనీ ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని కంపెనీ ప్రతినిధి షేక్ తెలిపారు

**EENADU: 03-03-15**

### 'శ్రీచైతన్య'లో ఇండస్ టవర్స్ ప్లేస్‌మెంట్ డ్రైవ్



డ్రైవ్‌లో పాల్గొన్న విద్యార్థులు

**తిమ్మాపూర్ :** శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం ఇండస్ టవర్స్ కంపెనీ వారు నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షకు వివిధ కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ ఆర్‌వీఆర్‌కే చలం తెలిపారు. డ్రైవ్‌లో ఈఈఈ, మెకానికల్ విభాగం ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొనగా ఫలితాలను రాత్రి వరకు విడుదల చేస్తామని కంపెనీ ప్రతినిధి షేక్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని కెరీర్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులు తమ బయోడేటా, జిరాక్స్ సర్టిఫికెట్లు, ఫొటోలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కో ఆర్డినేటర్లు సుధాకర్, చంద్రసేనాచారి పాల్గొన్నారు.

**Sakshi: 03-03-15**